# దొంగలుంటారు!

- విశ్వమోహిని




విజయవాడ రైల్వే స్టేషన్ కుంభమేళాని తలపుకు తెస్తోంది.

ఒకటవ నంబరు ప్లాట్ ఫాం మీద నిలుచుని, జనంలోని జవ్వనుల యవ్వన సౌందర్యాలను కళ్లతోటే జుర్రుకుంటున్నాడు శివరాం. సేల్స్ రిప్రెజెంటేటివ్ అతను. ముప్పయ్యేళ్లుంటాయి. ఉద్యోగ రీత్యా తరచు ఊళ్లు తిరుగుతూంటాడు.

శివరాంకి అందమైన భార్యా, ముద్దులొలికే మూడేళ్ల పాప ఉన్నారు. వారంటే అతనికి ప్రేమానురాగాలు ఉన్నాయి. లేనిదల్లా బుద్ధి నిలకడే! అందం ఏ రూపంలో ఉన్నా ఆరాధనీయమేనన్నది అతని సిద్ధాంతం. ప్రకృతిలోని అందాలన్నిటినీ పుణికి పుచ్చుకున్న స్త్రీ పరాయిదయినా సరే తన పరం చేసుకోవడంలో తప్పు లేదన్నది అతని తలంపు. అందుకే అమ్మాయిలను చూస్తే మైమరచిపోతాడు. క్లుప్తంగా చెప్పాలంటే - అమ్మాయిలు అతని ఏకైక వీక్‌నెస్!

"ఎక్స్‌క్యూజ్ మీ!" అన్న కోమల స్వరం చెవులలో పడడంతో నాగస్వరం విన్న మిన్నాగులా అటువైపు చూశాడు శివరాం.


ఆల్చిప్పల్లాంటి కన్నులతో, అమాయకపు చూపులతో తనవంకే చూస్తూన్న ఓ కోమలి!

తన పక్కనే ఉన్న అందాల రాశిని గమనించకుండా దూరంగా ఉన్న గుంపుల్లో అందాలను వెదుక్కుంటున్న తన మందమతికి చింతిస్తూ ఆమె వంక పరిశీలనగా చూశాడు శివరాం.

పాతికేళ్లలోపే ఉంటుంది ఆమె వయసు. అయిదున్నర అడుగుల పొడవు, మీగడరంగు మేనిఛాయతో సోయగకన్నులతో సొగసుగా, స్లిమ్‌గా ఉందామె. క్రీమ్ కలర్ శారీ, బ్లౌజ్, బ్లౌజులోంచి నీడలా కనిపిస్తూ కవ్విస్తున్న బ్రా.... ఆమె సౌందర్యానికి మెరుగులు దిద్దాయి.

అతని చూపులు గమనించి ఇబ్బందిగా కదిలింది ఆ యువతి.

"మీరెంత వరకు వెళుతున్నారు?"



**తెలివి**

*'నువ్వు లేక నేను లేను' చిత్రం ఊహించిన విధంగానే విజయవంతం అయ్యింది. ఈ సినిమాతో మళ్ళీ తరుణ్ కొండెక్కి కూర్చున్నాడు.*

*ఏమిటయ్యా హీరోగా ప్రొడ్యూసర్ల కష్టసుఖాల్ని మీరూ ఆలోచించి అందుబాటులో వుండాలికదా? అని అడిగితే... 'నేను రేటు పెంచడం లేదు. నాకున్న డిమాండ్‌ను బట్టి తెలుగు, తమిళ భాషా చిత్రాల నిర్మాతలు ఇష్టపడి ఆఫర్ చేసిన ఎమౌంట్‌నే తీసుకుంటున్నాను" అంటున్నాడు తెలివిగా.*

*(బావుంది! రూపాయి తక్కువైతే ఒప్పుకుంటాడా?)*

అనడిగింది. ఆమె స్వరంలో కోయిల దాగి ఉన్నట్లనిపించింది అతనికి.

"రాజమండ్రి" అన్నాడు చిరునవ్వుతో.

"నేనూ అక్కడికే" అందామె. "అయితే మీరూ మెయిల్ కోసమే ఎదురు చూస్తున్నారన్న మాట?"

ఆ కోమలి తనంతట తానే తనతో మాటలు కలపడం చాలా ఆనందంగా ఉంది అతనికి. తామర తూండ్ల వంటి చేతులతో ఆమె సూట్ కేసు పట్టుకుని నిలుచోవడం చూసి తన చేతులే నొప్పి పుడుతున్నట్లుగా నొచ్చుకున్నాడు.

"అదేమిటీ, సూట్‌కేసు చేత్తోనే పట్టుకు నిలుచున్నారు? బరువుగా కూడా కనిపిస్తోంది. మీ సుకుమార హస్తాలు నొప్పి పుట్టవూ? క్రింద పెట్టండి" అన్నాడు చొరవగా.

పెదవులు విడీ విడినట్లుగా నవ్విందామె.

"ప్రయాణంలో సామాన్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని మరీ మరీ చెప్పింది మా అమ్మమ్మ" అంది.

నవ్వేశాడతను. "పరవాలేదులెండి. ఇద్దరం ఉన్నాంగా, కాసేపు క్రింద పెట్టండి" అన్నాడు.

ఆమె కూడా ఏమనుకుందో, సూట్‌కేస్‌ని క్రింద పెట్టి చేతులు సవరించుకుంది.

'మీ రూపం లాగే మీ పేరు కూడా అందమైనదే అయి ఉండాలి. అదేమిటో అడగొచ్చునా?" అన్నాడు మెల్లిగా ఆమెను లైనులోకి దింపడానికి ప్రయత్నిస్తూ.

"అడిగేశాక అడగొచ్చా అంటారేమిటి?" అని నవ్విందామె. "అయినా పరాయి మగాళ్లకు ఆడపిల్లలు తమ పేర్లు, వివరాలు చెప్పకూడదంది మా అమ్మమ్మ."

విలన్‌లా మధ్య ఈ అమ్మమ్మేమిటి? అనుకున్న శివరాం "మీరు అమ్మమ్మ కూచిలా ఉన్నారే!" అన్నాడు జోకింగ్‌గా.

"నా స్నేహితురాళ్లంతా ఆ మాటే అంటారు నన్ను!" అని జవాబిచ్చిందామె, నోటిలోని ముత్యాలను తళుక్కుమనిపిస్తూ.

ఆమెతో సెన్సూ, నాన్సెన్సూ మాట్లాడుతుంటే టైమే తెలియలేదు అతనికి.

హఠాత్తుగా 'యువర్ ఎటెంషన్ ప్లీజ్....' అంటూ మైక్‌లో వినిపించిన ప్రకటనను ఆలకించగానే టెన్షన్‌లో పడిపోయారిద్దరూ.

'చెన్నై నుండి హౌరా వెళ్లు మెయిలు మూడో నంబరు ప్లాట్ ఫాం వచ్చుచున్నది....'

"అరె! ఇంతవరకు ఒకటో నంబరుకు వస్తుందన్న వాళ్లు మూడో నంబరంటారేమిటి హఠాత్తుగా?" అన్నాడు శివరాం విసుగ్గా.

"అయ్యయ్యో, ఓవర్ బ్రిడ్జ్ దాటాలి కదూ మనం?" అందామె కంగారుగా సూట్‌కేస్‌ని అందుకుంటూ.

"పరవాలేదులెండి, మెయిల్ చాలా సేపు ఆగుతుందిక్కడ" అన్నాడతను.

"అసలే జన సందోహాన్ని చూస్తే భయం నాకు. అందుకే ఒంటరి ప్రయాణమంటే ఇష్టముండదు" అందామె స్వగతంలా.

"జంటగా నేనున్నాను గదా! మీరేమీ వర్రీ అవకుండా నాతో రండి" అన్నాడు శివరాం. ఆ అమ్మాయి అంత సులభంగా తనకు చేరికవ్వడం ఆనందంగా ఉందతనికి. ఆ ఛాన్సు పోనివ్వకూడదనుకున్నాడు. పైగా ఇద్దరిదీ ఒకే ఊరు కనుక తమ పరిచయాన్ని కేవలం ప్రయాణానికే పరిమితం చేయకూడదని అనుకుంటూ ఆమెను కలుసుకునే అవకాశము. ఆమె అందాలను అనుభవించే అదృష్టము కల్పించుకోవాలని ఆరాట పడ్డాడు.

బరువుగా వున్న సూట్‌కేస్‌ని మోయలేక మోస్తూ శివరాం వెనకాలే నడుస్తోందామె. కొన్ని అడుగులు ముందుకు వెళ్లిన శివరాం వెనక్కి తిరిగి చూసి, "సారీ! సూట్ కేసు బరువుగా ఉన్నట్టుంది. ఇలా ఇవ్వండి, నేను మోసుకొస్తాను" అంటూ పెట్టెను అందుకోబోయాడు.

ఇవ్వలేదామె. "ప్రయాణంలో కొత్త వాళ్లను నమ్మకూడదని చెప్పింది మా అమ్మమ్మ" అంది చల్లగా, మెల్లగా.

ఒళ్లు మండిపోయిందతనికి, ఆ పిల్ల మీద కాదు ఆ పిల్ల అమ్మమ్మ మీద! 'అమ్మమ్మ కబుర్లతో అమ్మాయిలనిలా ఎందుకు పాడుచేస్తారో ఈ అమ్మమ్మలు?!' అనుకున్నాడు కసిగా.

"అరగంట నుంచి ఎన్నో ముచ్చట్లాడుకున్నాం.



**హడావుడి**

*'దీవానపన్' చిత్రం ఫ్లాపయిన విషయం తలచుకుంటూ దియామిర్జా తెగ బాధపడిపోతోంది. మొదటి రెండు మూడు వారాలూ బ్రహ్మాండంగా సినిమా రన్ అయ్యింది. అయితే తర్వాత డ్రాప్ అయింది. "నేను చాలా కష్టపడి చేశాను. ఆ విషయం అందరికీ తెలుసు. అర్జున్‌రాంపాల్ కూడా బాగా చేశాడు. ఎక్కడ తేడా వచ్చిందో అర్థం కావటంలేదు" అంటోంది మిర్జా.*

*(అసలు తక్కువ హడావుడి ఎక్కువై పోయింది)*

పైగా ఒకే ఊరి వాళ్లం కూడాను. నేనింకా కొత్త వాడినే అనుకుంటున్నారా?!" అన్నాడు వీలయినంత సౌమ్యంగా.

ఆమె ఓ బేల చూపు చూసి, "సారీ అండీ!" అంటూ సూట్‌కేస్‌ని అతనికందించింది. అతని ముఖం వెలిగి పోయింది. అయితే ఆ వెలుగు క్షణం కూడా నిలవలేదు.

కారణం - సూట్ కేస్‌ని మళ్లీ అతని చేతిలోంచి లాగేసుకుందామె!

తెల్లపోయి "మళ్లీ ఏమయింది?" అనడిగాడు.

సుకుమారమైన తన చూపుడు వ్రేలితో పక్కనున్న బోర్డు వంక చూపించింది.

'దొంగలుంటారు....!' అన్న 'హెచ్చరిక' అది.

ఖంగుతిన్నాడు శివరాం. 'ఏమిటీ ఈ పిల్ల ఉద్దేశ్యం? నేను దొంగలా కనిపిస్తున్నానా?' అనుకుని పట్టరాని ఆగ్రహం కలిగింది. సూట్‌కేస్‌ని పట్టాల మీదికి విసిరికొట్టి 'గోటు హెల్!' అని అరవాలనిపించింది.

కాని, ఎప్పుడు, ఎక్కడ, ఎలా ప్రవర్తించాలో అతనికి బాగా తెలుసు. అందుకే సక్సెస్‌ఫుల్ సేల్స్‌మాన్ కాగలిగాడు! ఆమె పైన అరిచి, ఆమెను విడిచి, తన దారిన తాను వెళ్లిపోవచ్చును. కాని, అవసరం తనది. ఆమెను బాగా మచ్చిక చేసుకోవాలి. తన దారికి మరల్చుకోవాలి. ఆ తరువాత తన వాళ్లోకి వాల్చుకోవాలి! అందుకు ఆమెతో కలిసి ప్రయాణం చేయాలి. క్షణికావేశంలో అంత చక్కటి అవకాశాన్ని జారవిడుచుకుంటే ఆనక విచారించవలసుంటుంది తాను. అందుకే 'పేషెన్స్, మై బాయ్!' అని మనసులోనే హెచ్చరించుకున్నాడు.

ముఖంలో చిరునవ్వు పులుముకుని "మరీ అమాయకుల్లా ఉన్నారు మీరు. దొంగలకూ, దొరలకూ తేడా తెలియక పోతే ఎలా? ఆఫ్ కోర్స్ అది మీ తప్పు కాదనుకోండి. మీ అమ్మమ్మ ట్రెయినింగు అదంతా. ఔనంటారా?" అన్నాడు.

నవ్విందామె సిగ్గుపడి.

"నా మీద నమ్మకం కలగాలంటే ఓ పని చెయ్యండి. నా బ్రీఫ్ కేస్ తేలిగ్గానే ఉంది. దాన్ని మీరు తీసుకుని మీ సూట్ కేసు నా చేతికివ్వండి" అన్నాడు మళ్లీ.

"సారీ అండీ! మిమ్మల్ని అవమానించాలని కాదు. ఆ హెచ్చరిక చూస్తే భయం వేసిందంతే!" అందామె నొచ్చుకుంటూ.

"పరవాలేదు లెండి. ఇదిగో నా బ్రీఫ్‌కేసు. మీ సూట్‌కేస్ ఇలా ఇవ్వండి" అంటూ ఆమె ఒద్దంటున్నా వినకుండా చొరవ చేసాడతను.

ఒకరి పెట్టె ఒకరు మార్చుకుని నడిచారిద్దరూ. ఓవర్‌బ్రిడ్జి మీదికి చేరేసరికి జనంలో చిక్కుకుని వెనకబడిందామె. 'త్వరగా రండి' అంటూ ముందు నడిచాడతను.

మెయిల్‌ని సమీపించిన శివరాం ఓ కంపార్ట్ మెంటు వద్ద ఆగాడు. ఆమె ఇంకా చేరుకోలేదు. జనం రద్దీలో మనిషి కనిపించడం లేదు. 'ఆమె దారి తప్పి మరో ప్లాట్ ఫాం వైపు వెళ్లి పోలేదుగదా?' అన్న సందేహం కలిగింది అతనికి.

అంతలో మెయిలు కూత వేసింది. కదులుతూంటే ఎక్కేసాడు. 'అసలే పిరికి పిల్లలా ఉంది. ఏ కంపార్ట్ మెంటులోనో ఎక్కేసి ఉంటుంది' అనుకుంటూ లోపలే ఆ చివరి నుండి ఈ చివరి వరకూ బోగీలన్నీ వెదికేసాడు. ఆమె ఎందులోనూ లేదు!

'ఆ సుకుమారి జనంలో ఈదలేక ట్రెయిన్ మిస్ చేసుంటుంది. అసలే అనుమానపు మనిషి. తన సూట్ కేసుతో నేను పరారయ్యానంటూ పోలీస్ కంప్లెయింట్ ఇచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు. అనవసరపు చిక్కుల్లో పడతాను నేను' అనుకునే సరికి భయం కూడా కలిగిందతనికి. రాజమండ్రి స్టేషన్‌లో దిగగానే తానే పోలీసుల వద్దకెళ్లి జరిగింది చెప్పాలని నిశ్చయించుకున్నాడు.

సూట్ కేస్‌ని పై బెర్త్ మీద పెట్టబోతూంటే లాక్ తెరుచుకున్నట్లనిపించింది. మూయబోతూ కుతూహలం ఆపుకోలేక లోపల ఏమున్నాయో చూడాలనిపించింది.

సూట్‌కేస్‌ని తెరిచిన శివరాం అందులోని వస్తువులను చూసి షాక్ తిన్నాడు. ఓల్డ్ న్యూస్ పేపర్సు కట్టలు తప్ప మరేమీ లేదు లోపల!

అంతే! క్షణాలలో సీను అర్థమయిపోయిందతనికి.... పైకి కనిపిస్తున్నట్టు అమాయకపు యువతి కాదామె. ఆరి తేరిన దొంగ! తన రూపలావణ్యాలతో పురుషుల్ని వశం చేసుకుని మోసం చేయడం ఆమె వృత్తి! తన బోటి యువకులకు స్త్రీల పట్ల గల బలహీనతను ఆమె ఆ విధంగా క్యాష్ చేసుకుంటోందనడంలో సందేహం లేదు.

'ఎంత తెలివిగా నన్ను వంచించింది ఆ నెరజాణ!' అనుకున్నాడు శివరాం. అంతలోనే తన బ్రీఫ్ కేసులో భార్య బర్త్‌డే కోసమని కొన్న ఇరవై వేల గోల్డు చెయినూ, అయిదు వేల క్యాషూ ఉన్న సంగతి గుర్తుకు రావడంతో గుండె గుభేలుమని సీట్లో చతికిల బడిపోయాడు.

ఆమె యవ్వనాన్ని, అందాన్నీ అక్రమంగా అనుచితంగా దోచుకోవాలనుకున్న తన దురాశే అందుకు కారణం అన్న సత్యం స్ఫురించడంతో - మళ్లీ జన్మలో అలాంటి తప్పుడు పనులకు పూనుకోరాదనీ, పరాయి కాంతవైపు కన్నెత్తికూడా చూడకూడదనీ - అప్పటికప్పుడే ఓ దృఢమైన నిశ్చయానికి వచ్చేశాడు.

జరిగిందంతా మళ్లీ మళ్లీ బుర్రలో కుమ్మరి పురుగులా దొలుస్తూంటే - 'హౌరా కోమలీ...!' అనుకోకుండా ఉండలేకపోయాడు శివరాం, హౌరా మెయిలు పట్టాల మీద హోరు చేస్తూ జోరుగా పరుగిడుతూంటే. ❀

